# చరిత్ర

## సింధు నాగరికత

★ 'సింధు ప్రజల కాలంలో వరిసాగు లేదు' అన్నది – ఎ.ఎల్. భాషం.

★ 'సింధు ప్రజలు యోని – లింగ పూజ చేసేవారు' అన్నది – సర్‌జాన్ మార్షల్.

★ 'సర్ జాన్ మార్షల్ యోని – పూజ సిద్ధాంతాన్ని తిరస్కరించింది' – ఎఫ్.డేల్స్.

★ భారతదేశంలో అధిక సింధు నాగరికత పట్టణాలు బయటపడిన రాష్ట్రం – గుజరాత్.

★ సింధు ముద్రికలపై (270) అధికంగా ముద్రించిన జంతువు – వృషభం.

★ కాల్చిన మట్టి బొమ్మలను టెర్రాకోట బొమ్మలుగా పేర్కొంటారు.

★ సతీసహగమన ఆచారాన్ని సూచించే ఆనవాళ్లు లభించిన ప్రాంతం లోథాల్.

★ టెర్రాకోట బొమ్మలపై కనిపించని జంతువు ఆవు.

★ సింధు కాలంనాటి కుండలు ఎక్కువగా ఎరుపు రంగులో ఉండేవి.

★ చదరంగం ఆటకు సంబంధించిన ఆనవాళ్లు లభించిన ప్రాంతం – లోథాల్.

★ నాటి ప్రధాన రవాణా సాధనం ఎడ్లబండి.

★ నేసిన నూలు వస్త్రం ముక్క (మసిబట్ట) లభించిన ప్రాంతం కాళీభంగన్.

★ ఇంగ్లిష్ బాండ్‌గా పిలిచే తాపీ పనిని ప్రవేశపెట్టింది సింధు ప్రజలు.

★ స్త్రీలు పెదాలకు రంగులు (లిప్‌స్టిక్) వాడేవారని పేర్కొన్న చరిత్రకారుడు ఆర్.సి.మజుందార్.

★ సింధు ప్రజలు లాపిజ్‌లాజులి అనే ప్రత్యేక రాతిని ఉత్తర అఫ్గనిస్థాన్ నుంచి దిగుమతి చేసుకునేవారు.

★ నటరాజ విగ్రహాన్ని పోలిన రాతి విగ్రహం లభించిన ప్రాంతం హరప్పా

★ స్త్రీల మర్మాంగాలను పోలిన రాళ్లు హరప్పా పట్టణంలో లభించాయి.

★ ఏనుగును మచ్చిక చేసుకున్నట్లు గుజరాత్ ప్రాంతంలో ఆధారాలు లభించాయి.

★ జంతు బలి అవశేషాలు లభించిన ప్రాంతం కాళీభంగన్.

★ పులిబొమ్మను పోలిన జంతువు ఉన్న టెర్రాకోట ముద్రిక లభించిన ప్రాంతం బన్వాలి

★ సింధు నాగరికతను నిర్మూలించిన వారు ఆర్యులు.

### ఆర్య నాగరికత

#### మలి వేదకాలం క్రీ.పూ. 1000 – 600

★ మలి వేదకాలంలో ఆర్యులు గంగా – యమునా అంతర్వేదిలో నివసించేవారు.

★ మలివేద ఆర్యుల వలసను బ్రాహ్మణాలు వివరిస్తాయి.

★ మలివేద కాలంలో రాజును సామ్రాట్ అని పిలిచేవారు.

★ రాజ్యాన్ని మహా జనపథం అనేవారు.

★ రాజుకు పాలనలో సహాయపడే ఉద్యోగులను రత్నిన్‌లు అనేవారు.

★ పన్ను వసూలు అధికారిని భాగదుష అనేవారు.

★ కోశాధికారిని సంగ్రహితగా పేర్కొనేవారు.

★ గణకుడు / గణాంకాధ్యక్షుడిని అక్షవాస అనేవారు (జూద గృహంపై అధిపతి)

- పోలీసు విధులు నిర్వహించే వ్యక్తిని అధికృతగా పేర్కొనేవారు.
- రాజులు రాజసూయ, అశ్వమేధ, వాజపేయం లాంటి యజ్ఞ యాగాలను మలి వేదకాలంలోనే ప్రారంభించారు.
- మలి వేదకాలంలో ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయంగా మారింది.
- వరి, గోధుమ, బార్లీ, పత్తి లాంటి పంటలను పండించేవారు.
- వడ్రంగం, లోహపు పని, చర్మాలను శుద్ధి చేయడం, నేత, కుండలు చేయడం లాంటి పరిశ్రమలు ప్రారంభమయ్యాయి.
- మలి వేదకాలంలో దంతపు పని (ట్యానింగ్ పరిశ్రమ) లేదు.
- శతమాన, కర్షాపణ (కృష్ణాలు) లాంటి నాణేలు వాడేవారు.
- వర్ణ వ్యవస్థ క్లిష్టమైంది. వృత్తుల ఆధారంగా అనేక కులాలు ఆవిర్భవించాయి.
- వర్ణాశ్రమ ధర్మాలు నాలుగు మలి వేదకాలంలో అభివృద్ధి చెందాయి.
- వర్ణాశ్రమ ధర్మాల గురించి తొలిసారిగా ప్రస్తావించింది ఐతరేయ బ్రాహ్మణం.
- బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం ధర్మాలను ఛాందోగ్యోపనిషత్తు వివరించగా, సన్యాసంతో సహా నాలుగు ఆశ్రమ ధర్మాలను 'జాబాలోపనిషత్తు' వివరించింది.
- గోత్ర వ్యవస్థ మలి వేదకాలంలోనే (అధర్వణ వేదం) ఆవిర్భవించింది.
- స్త్రీ స్థానం దిగజారింది. వంటింటికే పరిమితమైంది. బాల్య వివాహాలు లాంటి సాంఘిక దురాచారాలు అధికమయ్యాయి.
- మలి వేదకాలంలో త్రిమూర్తుల ఆరాధన ప్రధానంగా ఉండేది.
- రుగ్వేదంలోనే 33 మంది దేవుళ్ల ప్రస్తావన కనిపిస్తుంది.
- అగ్ని దేవుడిని రెండో అతి ముఖ్యమైన దేవుడిగా పేర్కొన్నారు. 'అగ్ని'ని దేవతలకు, ప్రజలకు మధ్యవర్తిగా ప్రస్తావించారు.
- సోమ, సుర అనే మత్తు పానీయాలను ఆర్యులు సేవించేవారు.
- సోమను యజ్ఞ యాగాల సమయంలో, సురను అన్నివేళలా సేవించేవారు.
- వస, అధివస అనే దుస్తులను ఆర్యులు ధరించేవారు.
- వేదకాలంలో అతిథిని గోఘన అని పిలిచేవారు.
- ధాన్యాన్ని వ్రిహి అని, ఇనుమును అయస్ అని పిలిచేవారు.
- ఆర్య నాగరికతను దక్షిణా పథంలో విస్తరింపజేసింది అగస్త్యుడు.
- 'యుద్ధం ఎల్లప్పుడూ మానవ హృదయాల్లో ప్రారంభమవుతుంది' అని అధర్వణ వేదం పేర్కొంది.
- మలివేద కాలం నాటికి రాజు అధికారాలు బలపడినట్లు శతపథ బ్రాహ్మణం వివరిస్తుంది.
- రుగ్వేద కాలంలో వర్ణం అంటే వర్గం అని అర్థం. కానీ మలి వేదకాలంలో వర్ణం అంటే కులం అని అర్థం.
- మలివేద కాలం నాటి శూద్రుల ప్రత్యేక దైవంగా పుషాన్‌ను పేర్కొంటారు.
- సీతను నాగలి దేవతగా పేర్కొంటారు.
- 'ఉపనయన' క్రతువు గురించి శతపథ బ్రాహ్మణం వివరించింది.
- హిందూ మతంలో 44 సంస్కారాలు ఉండేవి.
- మలి వేదకాలంలో రాజ్యాలు, భూముల ఆక్రమణల కోసం యుద్ధాలు జరిగేవి.
- ఉపనయన సంస్కారం పొందే అర్హత కలిగిన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్గాలను 'ద్విజులు' అని పిలిచేవారు.
- వడ్డీ వ్యాపారం గురించి శతపథ బ్రాహ్మణంలో పేర్కొన్నారు.
- విధాత అనేది పురాతమైన గిరిజన/ ఆటవిక జాతుల సభ. మలివేద కాలంలో ఈ సభ అదృశ్యమైంది.

**రచయిత: బొత్సనాగరాజు**